
ప్రజాశక్తి
సోమవారం 22 జులై 2024





రేబిస్ నివారణపై అవగాహన

నెల్లూరు : రేబిస్ రహిత భారత నిర్మాణమే లక్ష్యంగా పనిచేసే దిశగా ఆదివారం, బారాషహీద్ దర్గా రొట్టెల పండగలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్లూ క్రాస్ మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో రేబిస్ రహిత భారత్..రొట్టె ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇందుకూరుపేట సి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కుక్క కరిచిన తర్వాత ఆగాయాన్ని శుభ్రంగా కడిగి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్ళినట్లయితే కుక్కకాటు నివారణ మందు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. కుక్క కరిచిన బాధి తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోటమిట్ట అర్బన్ పి.హెచ్.సి డాక్టర్ సిహెచ్ నవీన్ కష్ణ, రాపూర్ ఫైర్ ఆఫీసర్ వి. కుప్పయ్య, నెల్లూరు ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ కే.నారాయణ ఆర్ఎంపి. పి. హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, కోలా రవీంద్రబాబు ఉన్నారు.



రొట్టెల పండుగ జనసంద్రం..

- ◆ముగిసిన వేడుక
- ◆10 లక్షల మంది హాజరు
- ◆నగరంలో ట్రాఫిక్ జామ్
- ◆చివరి రోజు పోలీసుల వైఫల్యం

బారా షాహీద్ రొట్టెల పండుగ ఘనంగా ముగిసింది. ఆదివారం చివరి రోజులు భారీగా జనం తరలివచ్చారు. స్వర్ణాల చెరువులో జన సంద్రం కనపించింది. ఐదు రోజులు జరిగిన పండుగలో సుమారు 10 లక్షల మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు. గతంలో కంటే జనం తక్కువగానే వచ్చారు. 2019లో సుమారు 25 లక్షల మంది వచ్చారని తెలిపిన అధికారులు భారీ వర్షాలు, వరదలు కారణంగా భారీగా తగ్గారు. దర్గా కమిటీ ఏర్పాట్లు భారీగా చేసింది. వర్షంతో భక్తులు కొంత ఇబ్బందులు పడ్డా చివరికి రొట్టెల పండుగ విజయవంతమైయింది. పోలీసులు ఐదు రోజులు కష్టపడి పనిచేశారు. చివరి రోజు ట్రాఫిక్ పట్టించుకోకపోవడంతో నగరం మొత్తం ట్రాఫిక్ జామ్ అయింది. భక్తులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దర్గా కమిటీ, అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఐదు రోజులపాటు నిర్వహించిన రొట్టెల పండుగ విజయవంతంగా ముగిసింది. ఈనెల 17న మొదలైన పండుగ 21వ తేదీ ఆదివారం వరకు ఘనంగా జరిగింది. ఈ ఐదు రోజుల్లో సుమారు 10 లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నారు. శనివారం, ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. దేశ నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కష్ణ కాంత్, జేసీ సేతుమాధవన్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ నర్మద, వివిధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. పండుగకు ముందు నుంచే మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఏర్పాట్లపై ప్రత్యేక దష్టి సారించడం.. సమర్థవంతంగా పనిచేసే దర్గా కమిటీ ఛైర్మన్ ఖాదర్ బాషా, కమిటీ సభ్యులను నియమించి నిరంతరం పర్యవేక్షించడం రొట్టెల పండుగ విజయవంతం కావడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం... కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించ చడం వంటి దశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు



చివరి రోజుల భారీగా హాజరైన జనం

సరికొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్లు పట్ల భక్తులు సంతప్తి వ్యక్తం చేశారు. దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేశారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 500 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధికులను అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూమ్ సేవలను అందరూ శభాష్ అని మెచ్చు కుంటున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించగా 5,000 మందికి పైగా సిబ్బంది మూడు షిఫ్ట్‌లలో పనిచేశారు. దర్గాలో ఏ రోడ్డు చూసినా పరిశుభ్రంగా కనిపించాయి. దర్గా ఆవరణంలో ఎప్పటికప్పుడు చెత్త తొలగించడానికి వాహనాలు నిరంతరం పనిచేసాయి. మరుగుదొడ్ల వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా తరలించారు. స్నానపు గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఘాట్ పరిసర ప్రాంతాలను అనునిత్యం బ్లీచింగ్, ఫినాయిల్ చల్లుతూ పరిశుభ్రంగా ఉండేలా కార్మికులు చురుగ్గా పనిచేశారు. దర్గాకు విచ్చేసిన వివిధ ప్రాంతాల భక్తులు పారిశుధ్య కార్మికుల శ్రమకు సలాం చేశారు.

ట్రాఫిక్‌లో జనం ఇబ్బందులు...!

రొట్టెల పండుగ సందర్భముగా ఆదివారం నెల్లూరు నగరం, చుట్టు పక్కల నుంచి జనం భారీగా తరలివచ్చారు. దర్గాకు వెళ్లే మార్గం మొత్తం జనంతో నిండిపోయింది. పోలీసులు ఐదు రోజులు రెండువేల మంది బందోబస్తు పర్యవేక్షించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి ట్రాఫిక్ నిబం ధనలు వట్టించుకోకపోవడంతో పొదలకూరు రోడ్డు మొత్తం ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆటోలు, కార్లు, స్కూటర్లు రోడ్లలో నడ వలేని పరిస్థితి వచ్చింది. రాత్రి 7 గంటలకు కొద్దిసేపు వర్షం కావడంతో జనం తడిసి ముద్దయ్యారు.

కమిటీకి అభినందనలు..!

రొట్టెల పండుగ ఘనంగా నిర్వహించడానికి కషిచేసిన దర్గా కమిటీ, మున్సిపల్, పోలీసులు, రెవెన్యూ, మీడియాను ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. బోటు క్లబ్‌లో ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో అందరి కృషిని ప్రత్యేకంగా చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగడానికి ప్రతి ఒక్కరు కృషిచేశారన్నారు. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిఎస్‌పి శ్రీనివాసులురెడ్డి,అసిస్టెంట్ కమీషనర్ నర్మదాతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



రొట్టెలు మార్చుకుంటున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



ట్రాఫిక్‌లో ఇబ్బంది పడుతున్న జనం

విద్యా రంగాన్ని పరిరక్షించుకోవాలి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కావలి

విద్యా రంగాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం కావలిలోని మన్నెంగోపాల కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో యు.టి.ఎఫ్. జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నెల్లూరు జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు అధ్యక్షతన జరగ్గా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యసించారు. గత వైసిపి ప్రభుత్వం 117 జి.ఒ. అమలు చేయడం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టడం, పాఠశాలల విలీనం చేయడం వల్ల అకడమిక్ ఇయర్ ప్రారంభమైనా కూడా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు చేరకుండా పోయారని తెలిపారు. దాదాపు 4లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరకుండా, ప్రయివేటు పాఠశాలల్లో చేరిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు చేపట్టిన "యువగళం" పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 117 జి.ఒ.ను రద్దు చేయాలని, 1నుండి 5వ తరగతి వరకు వరకు ప్రాథమిక పాఠశాలలను కొనసాగించాలని, సమాంతర మీడియంను కొనసాగించాలనే డిమాండ్‌లను ప్రస్తుత ప్రభుత్వం ఎదుట ఉంచామని, ప్రభుత్వం ఇంతవరకూ స్పందించలేదని తెలిపారు. ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 సంవత్సరాలైన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుంటుందని తెలిపారు. "విద్యారంగ వికాసం కోసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం" లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఉద్యమం 50 సంవత్సరాల్లో ఏ మేరకు ప్రగతి సాధించింది.. భవిష్యత్తులో ఉపాధ్యాయ సంక్షేమం, విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ఏం ప్రయత్నం చేయాలనే అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తున్నామన్నారు. విద్యా రంగానికి పునాది తరగతులు నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు బలహీన పడితే, భవిష్యత్తులో అవి ఉండని పరిస్థితులు ఏర్పాడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్.సి.ఇ.ఆర్.టి.ని మెరుగుపరిచి ఆ సిలబస్‌ను ప్రవేశ పెడతారన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ 72 పాఠశాలల్లో పర్మినెంట్ అధ్యాపకులను నియమించాలని, 2003 డి.ఎస్.సి. ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలన్నారు. బోధనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు వి.వి. శేషులు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా రంగాన్ని ప్రభుత్వం బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో తొలుత జిల్లా కార్యదర్శి జి.వి.చలపతిశర్మ కార్యదర్శి నివేదిక ప్రవేశ పెడుతూ గత ఆరు నెలల్లో జిల్లాలో జరిగిన పలు కార్యక్రమాలను వివరించారు. జిల్లా కోశాధికారి మురళీధరరావు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి.శ్రీదేవి, జిల్లా గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, స్థానికులు బి.మాధవరావు, తోట వెంకటేశ్వర్లు, టి.సుబ్బరామ శర్మ, గాదిరెడ్డి మురళీకృష్ణ, పాసం శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు



పాల్గొన్న జిల్లా యుటిఎఫ్ కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు

ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెంలోని శ్రీ విష్ణుశ్వర శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం శివాలయం ప్రాంగణంలో గురుపౌర్ణమి సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్, జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో బింధుమీనన్ ఫౌండేషన్ డాక్టర్ బింధుమీనన్ సహకారంతో వారి బృందంతో కలసి ఉచితవైద్యబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా గామసర్పంచ్ గండూరి మంజుల పాల్గొన్నారు. అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ డిస్టిక్ చీఫ్ దాసరి సునీల్, సెక్రటరీ ఎస్.కె.నూరుద్దీన్, ఆఫీస్ సెక్రటరీ మళ్లీ సురేష్, అరిజినల్ సెక్రటరీ దాసరి తిరుమల, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





సోమిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

ఘనంగా ఆరాధన మహోత్సవాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండ గమండ్లపాలెంలో శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి 25వ ఆరాధన మహోత్సవాలు మోహన్ స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ మహోత్సవాలలో ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, కోడూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గత పాతికేళ్ళగా వరి గొండలో భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధనా మహో త్సవాలు నిర్వహిస్తున్న మోహన్ స్వామిని చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భగవాన్ వెంక య్య స్వా మి ఆశీస్సులు వరిగొండ గ్రామ ప్రజలకు, సర్వేపల్లి ని యోజకవర్గం ప్రజల తో పాటు జిల్లా ప్రజలకు ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు. సోమిరెడ్డి శ్రీని వాసులురెడ్డి బొమ్మి సురేంద్ర, ఉప్పల కిషోర్ గౌడ్, మన్నెం జి తేంద్ర గౌడ్ ఉన్నారు.

విద్యా రంగ సమస్యలపై చర్చ జరగాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి అసెంబ్లీ సమావేశం జరగనున్న క్రమంలో శాసన సభ్యులు అందరూ విద్యా రంగ సమస్యలపై చర్చకు డిమాండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ విజ్ఞప్తి చేవారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే విద్యార్థులకు గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల విద్యార్థులకు హాస్టల్ మెస్ ఛార్జీలు విడుదల కాలేదన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు వెన్ను.నరేంద్ర ,మెండా.శ్రీహర్ష జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ జిల్లా కమిటీ సభ్యులు మవీన్ ముఖ్య నాయకులు జీవన్,మురళి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్



విశ్రాంత ప్రధానోపాధ్యాయులును సన్మానిస్తున్న చక్కా వెంకట కేశవరావు

వెంకటరామయ్యకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

గురు పౌర్ణమి సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బొగ్గవరపు వెంకట రామయ్య (బివిఆర్)ను ఆయన శిష్యుడైన వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు బి.వి.ఆర్ ఇంటి వద్ద ఘనంగా సన్మానిం చారు. కేశవరావు మాట్లాడుతూ బి.వి.ఆర్ ఎంతో ప్రతిభగల ఉపాధ్యాయులని ఇటువంటి ఉపాధ్యాయులు నేటి ఉపాధ్యాయులకు ఎంతో ఆదర్శమన్నారు. విద్యార్థులను తన సొంత పిల్లల్లా భావించి విలువలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పే వాడని తెలిపారు. అటువంటి బి.వి.ఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళు ఉండాలని చక్కా కేశవ ఆకాంక్షించారు.

వినియోగదారుల హక్కులు పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి


ప్రజాశక్తి-గుడ్లూరు : వినియోగదారుల హక్కులు పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడారు.వినియోగదారులు నిరంతరం కొనుగోలు చేసే సరుకుల్లో కల్తీ వస్తోందని, తూకాల్లో జరుగుతుందన్నారు. అవినీతి అక్రమాలు అరికట్టటానికి వినియోగదారులు పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాన్ని పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. మార్కెట్లో సరుకులు కొనుగోలు చేసే ప్రతి వినియోగదారులు విధిగా రశీదు పొందాలన్నారు. ఈ మోసాలపై అప్రమత్తంగా ఉండేందుకు వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు.

పారిశుద్ధ్యం అధ్వానం

ప్రజాశక్తి -వలేటిరవారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లె గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్యం పారిశుధ్యం అధ్వానంగా ఉంది. పంచాయతీ పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి మినహా గ్రామంలోని అన్ని అంతర్గత రోడ్లు మురికి కూపాలుగా మారాయి. కొన్ని సిమెంటు రోడ్లు ఉన్నప్పటికీ వాటిపై మురుగు పేరుకుపోయి సిసి రోడ్లు రూపురేఖలు మారిపోయి అధ్వానంగా దర్శన మిస్తున్నాయి. గ్రామంలో రోడ్లకు సైడు కాలువలు లేకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు విమర్శిస్తున్నారు. నివాసాలలోని వాడుక నీరు, చెత్తా చెదారం అంతా రోడ్లపై పేరుకుపోయి దుర్వా సనతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి చిరు జల్లులు పడినా గ్రామం అంతా మురుగు నీరు చేరడంతో దోమలు విజంభిస్తున్నాయి. ఈ దోమలు కుట్టిన ప్రజల శరీరం అంతా దద్దుర్లు, తీవ్రమైన దురద వచ్చి అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్నది వర్షాకాలం కావడంతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి అయ్యవారిపల్లెలో పారిశధ్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్న దృశ్యం



అన్నదానం మిన్న

ప్రజాశక్తి-కందుకూరు : ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఎస్.బి.సురేంద్ర ప్రసాద్ రెడ్డి,జి.అపర్ణ దంపతులు వారి కుమారుడు శశిధర్ రెడ్డి గార్లు,పువ్వాడి వెంకటేశ్వర్లు, సుమలత దంపతులు (కామాక్షి కావ్య ప్రొవిజెన్స్),గుర్రం దినేష్ కుమార్, శిరీష దంపతులు, తాళ్లూరి సత్యన్నారాయణ, విజయవాడ పి. అంజనాదేవి, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో ఏర్పేడు పాపానాయుడుపేటలోని లక్ష్మీ నరసింహా అనాథ మానసిక దివ్యాంగుల ఆశ్రమం గిద్దలూరులోని సంజీవని అనాథ ఆశ్రమంలోని మధ్యాహ్న భోజనం, మధిర ఆదరణ అనాథ వద్ధాశ్రమాలలో రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి -నెల్లూరు

ప్రజలకు సేవ చేయడం మహాభాగ్యంగా భావిస్తున్నానని జనసేన పార్టీ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆదివారం పొదలకూరు మండలంలోని తుమ్మల తలుపురు గ్రామంలో వెంకయ్య స్వామి శిష్యుడు నారాయణ స్వామి ఆశ్రమంలో గురుపౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో .జనసేన పార్టీ తరఫున సేవ చేయడం అదష్టంగా భావిస్తున్నాను అన్నారు. పవన్ కళ్యాణ్ కు మంచి భవిష్యత్తు ఉండాలని ఆ దేవుని ప్రార్థించానని తెలిపారు.ప్రజల ఆశీస్సులు దీవెనలు ఆయనపై ఎల్లవేళలా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మంచి చేయడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివద్ధి దిశగా అడుగులు వేస్తుందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర, దువ్వూరు రాధాకష్ణారెడ్డి పాల్గొన్నారు.





మాట్లాడుతున్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

అందరూ ఆరోగ్యంగా ఉండాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

అందరూ నడవాలి అందరూ ఆరోగ్యంగా ఉండాలనే నినాదంతో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3కె రన్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సర్జన్ తెలిపారు. బిట్రగుంట ప్రాంతంలోని రైల్వే హాస్పిటల్ వెనక ఉన్న బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఆదివారం రాగాల శ్యాంసుందర్ పుట్టినరోజు సందర్భంగా క్రీడా మైదానంలో చెట్లను నాటి ప్రత్యేక ట్రీట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సర్జన్ రాజ్ గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, ఫౌండర్ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెట్లు నాటడం ఎంతో మంచిదని తెలిపారు. ప్రతిరోజు అరగంట పాటు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తువని, వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ అరగంట వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు రావన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మన్యం శ్రీనివాసులు, జనార్ధన్, జిలాని, మురళి, శేఖర్ సుబ్రమణ్యం, రిటైర్డ్ మిలటరీ సభ్యులు, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కలిగిరి



వింజమూరు మండలం సుజాతనగర్ కాలనీకు చెందిన సయ్యద్.ఇలియాస్ జీవనాధారం కోసం అద్దాలు దింపే పనికి వెళ్లి ప్రమాదవశాత్తు మెడకు తీవ్రమైన గాయమై రక్తస్రావంతో చెన్నైలోని ప్రయివేట్ హాస్పిటల్‌లో చేర్పించిన విషయాన్ని తెలుసుకున్న కలిగిరి మండలానికి చెందిన వ్యక్తి ఆర్.టి.వి రిపోర్టర్ గడ్డం పకీరయ్య వ్యక్తి తనవంతుగా మిత్రుల సహకారంతో ఇలియాస్‌కి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పేదవారు అని తెలిస్తే తనవంతుగా ఎంతోకొంత ఆర్థిక సహాయం చేయడం తోటి మిత్రులకు తెలియపరచి వారిలో సేవా దృక్పథాన్ని ఏర్పరిచి సేవా కార్యక్రమంలో తన మిత్రులను సైతం భాగస్వామ్యంలోని చేసి సమాజంలో పేదవారికి ఎంతో కొంత మేలు చేయాలని ఆశయం ఉన్న వ్యక్తిగా భావిస్తూ.. మంచి సేవ దృక్పథం కలిగిన వ్యక్తి పకీరయ్య అంటూ మీడియా మిత్రులు అభినందనలు తెలిపారు.



గురువు ఆనంద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గురు పూజోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కళలతో మానసిక ఉల్లాసం ఉంటుందని శ్రీ భారతి సంగీత నృత్య విద్యాలయ నిర్వాహకురాలు అపర్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని హిల్‌రోడ్డు వద్ద సంగీత విద్యాలయంలో గురు పూజోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు నృత్య సంగీత విభాగంలో శిక్షణ ఇస్తూ పేరుగాంచిన శ్రీ భారతి సంగీత నృత్య విద్యాలయ విద్యార్థులు హైదరాబాద్ రవీంద్రభారతిలో 17న చేసిన నృత్య ప్రదర్శనకు వారికి నృత్యకిరణ్ అవార్డులను బహూకరించినట్లు శ్రీ భారతి సంగీత నృత్య విద్యాలయ నిర్వాహకులు అపర్ణ తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన శిక్షణ గురువులు ఆనంద్, విద్యాలయ వ్యవస్థాపకులు అపర్ణకు 'నాట్య ప్రవీణ' అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గురుపౌర్ణమి పురస్కరించుకొని ఆత్మకూరు విద్యాలయంలో గురువులకు సన్మానించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య విద్యాలయ శిక్షకులు ఆనంద్, విద్యాలయ వ్యవస్థాపకులు అపర్ణను విద్యాలయ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ భారతి సంగీత, నృత్య విద్యాలయ నిర్వాహకురాలు అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సంగీతం నృత్యంపై కూడా అవగాహన కలిగి ఉంటే వారికి చదువులో మరింతగా రాణించేందుకు దోహదపడుతుందని ఆ దిశగా తల్లిదండ్రులు ఆలోచించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను గురువు అభినందించారు. కార్యక్రమంలో శేషసాయి బుక్‌షాప్ నిర్వాహకులు చక్రవర్తి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ విజయ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జూలై 23వ తేదీన ఆర్యా పథకంలో భాగంగా పుట్టగొడుగుల పెంపకంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తరగతి గదిలో క్లుప్తంగా వివరించి తరువాత క్షేత్రస్థాయిలో కూడా శిక్షణ ఇస్తామన్నారు. కె.వి.కె. సమన్వయకర్త డాక్టర్ జి.ఎల్.శివజ్యోతి తెలిపారు. ఆసక్తి గలవారు పేరుని ముందుగా ఫోన్ 9490004254 నెంబర్‌కి కాల్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు.

పలుచోట్ల గురుపౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-అనంతసాగరం



మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం బట్రెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురు పూర్ణిమ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం గంటలకు దుని ప్రజ్వలన, స్వామికి పాలాభిషేకం, అలంకరణ, అష్టోత్తర పూజ చేశారు. మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని సాయినగర్‌లో వెలిశియున్న సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి పరిమళ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సాయి వ్రతాన్ని నిర్వహించారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలో శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయాలకు భక్తులు క్యూ కట్టారు. వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున చేరుకొని సాయిబాబా ప్రత్యేక పూజలు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు మేళ్లచెరువు శివ కుమార్ శర్మ, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిని శైలజా రెడ్డి, కోడూరు నారాయణరెడ్డి, ఎల్ఐసి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా రోడ్డు నిర్మాణం

- కొద్దిపాటి వర్షానికే పగుళ్లిచ్చిన వైనం
- కొరవడిన నాణ్యతా ప్రమాణాలు
- లోపించిన పర్యవేక్షణ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

ప్రకాశం జిల్లా శింగరాయకొండ నుంచి నెల్లూరు జిల్లా మాలకొండ వరకూ 54.7 కిలోమీటర్ల పొడవుతో సుమారు 230 కోట్లతో 167-బి పేరుతో జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. అయితే ముందువైపు పనులు జరుగు తుండగానే వెనక వేసిన తారురోడ్డుకు పగుళ్లిచ్చాయి. చిన్నపాటి వర్షానికే కోతకు గురవుతున్న అప్రోచ్ రోడ్డు, కల్వర్టులు వంటివి జాతీయ రహదారి పనుల్లో నాణ్యతా లోపాలను కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి. ఈ జాతీయ రహదారి పనులు మొదలైనప్పటి నుంచి అడ్డదిడ్డంగా సాగుతున్నాయన్నారు. నాణ్యతా ప్రమాణాలు నిబంధనలు పాటించ చడంలేదని ప్రస్తుత ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు ఆరోపించారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు తమ కార్యకర్తలతో కలిసి అయ్య వారిపల్లి దగ్గర ఉన్న మెటల్ క్వారీని పరిశీలించారు. రోడ్డుకు నాసిరకం మెటల్ వినియోగిస్తున్నారని, ఈ మెటల్ వినియో గిస్తే రోడ్డు మన్నిక దెబ్బతింటుందని పర్యవేక్షణ అధికారులకు సూచించారు. దానిపై స్థానికులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. అయినా పనుల తీరులో మార్పు రాలేదు. ఇది శింగరాయ కొండ నుంచి మాలకొండ వరకూ జరుగుతున్న జాతీయ రహదారి పనుల దుస్థితి. శింగ రాయికొండ నుంచి మాలకొండ వరకూ మధ్య మధ్యలో గ్రామాల్లో వంతెనలు వంటి పనులు భూగర్భ డ్రెయినేజీలు వంటి పనులు జరుగుతున్నాయి. పనులు పూర్తి కాకుండానే కూనిపాలెం టోల్‌గేట్ సమీపంలో నిర్మాణంలో నాణ్యతా లోపాల వల్ల ముందు వేసిన తారురోడ్డుకు పగుళ్లు ఏర్పడ్డాయి.




కూనిపాలెం టోల్ గేట్ సమీపంలో పగుళ్లిచ్చిన తారురోడ్డు (ఫైల్)

పోకూరు, పోలినేనిపాలెం గ్రామాల మధ్య చిన్నపాటి వర్షానికి అప్రోచ్ రోడ్డు కోతకు గురయ్యాయి. దీంతో పనుల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. కూనిపాలెం సమీపంలో అప్రోచ్ రోడ్డు కోతకు గురవడంతో వంతెనకు రెండు వైపుల గండి పడి ప్రమాదకరంగా మారాయి. పర్యవేక్షణ అధికారులు కమిషన్ల కక్కుర్తి, కాంట్రాక్టర్ స్వార్ధం వెరసి కోట్లు పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. పర్యవేక్షణాధికారులు కమిషనకకు కక్కుర్తి పడి పనుల వైపు వెళ్లడంలేదు. దీంతో కాంట్రాక్టర్ నిబంధనలను తుంగలో తొక్కి పనులు ఇష్టానుసారంగా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాంతో పది కాలాల పాటు మన్నికగా ఉండాల్సిన జాతీయ రహదారి పనులు మున్నాళ్ల ముచ్చటగా మారే అవకాశాలున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారి పనులు నాణ్యతగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సిఎంను కలిసిన జిల్లా ఉద్యమ నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి



సిఎంకు నివేదికను అందజేస్తున్న నాయకులు

వెనుకబడి ఉన్న ఉదయగిరి ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా ఉద్యమ నేతలు కోరారు. ఆదివారం జిల్లా ఉద్యమ నేతలు మాట్లాడుతూ అభివృద్ధికి నోచక, వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ జనావాస లేమి ప్రాంతంగా మారుతున్న ఉదయగిరిని, పరిసర నియోజ కవర్గాలను కలిపి ప్రత్యేక జిల్లాగా చేయాలని శనివారం రాత్రి అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి ఆవశ్యకతను రిప్రజెంటేషన్ అందజేశామన్నారు. గత ప్రభుత్వ జిల్లాల విభజనలో తమ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నారు. తమ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని వెంటనే ఆదేశించ వ్యక్తం చేశామన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు, కనిగిరి, బద్వేలు, గిద్దలూరు నియోజకవర్గాల పరిధిలోని 21 మెట్ట మండలాలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నాయని, విస్తృతంగా మూడు జిల్లాల వారికి మేలు జరుగుతుందని వివరించారు. జిల్లా ఏర్పాటు ద్వారా రవాణా, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్య రంగాలు, వ్యవసాయ రంగాలు మెరుగు పడతాయని ఆశాభావం వ్యక్తం చేయగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమం లో జిల్లా ఉద్యమ నాయకులు డాక్టర్ కె.వేణు గోపాల్, షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం వద్ద ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో సీతారాములకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం హనుమాన్ ఉత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కర్నాటి ఆంజనేయులు రెడ్డి, కుడుముల సుధాకర్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి తేట వేణుగోపాలరెడ్డి, పులిమి శైలజారెడ్డి, ఐవి రమణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కాలం బుజ్జిరెడ్డి, లక్ష్మీరెడ్డి, మోహన్ రెడ్డి తదితరులున్నారు.

రాష్ట్రపతి పాలన కోరడం హాస్యాస్పదం

ప్రజాశక్తి-ఉదయగిరి



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, జెడ్పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి అధికారం చేపట్టి 45 రోజులలో రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాజధాని పోలవరం నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రిని జగన్మోహన్ రెడ్డి విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో రాక్షస పాలన అమలు జరిగింది చంద్రబాబు నాయుడు దగ్గర నుంచి అచ్చెన్నాయుడు వరకు అక్రమ కేసులు బనాయించి రాష్ట్రంలో అరాచక పాలన చేసి జగన్మోహన్ రెడ్డి ప్రజావేదికను పూజ చేసి రౌడీరాజ్యం చేసి ఆనాడు గుర్తుకు రాలేదా అని ప్రశ్నిస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డికి శాసనసభకు వెళ్లే ధైర్యం లేక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కోవడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కల్పించుకున్న అర్థం లేని విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.



నృత్య కళాకారులకు విందు ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు వింజమూరులో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు శ్రీనివాసులు వారి కుమారుడు కోడలు ఒట్టూరు.అర్జున్ – హర్షవర్ధిని దంపతులు ఆదివారం ఆస్ట్రేలియాలో నూతన గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఇటీవల హైదరాబాద్లో శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకాన్ని ప్రదర్శించి మంచిపేరు తెచ్చుకున్న నృత్య కళాకారులకు, సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు మంచి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. అలాగే సంయుక్త సేవాసంస్థకు నిత్యం అవసరమైన 12కుర్చీలను ఒట్టూరు శ్రీనివాసులు, ఆత్మకూరు కన్నయ్య, ఒట్టూరు చిత్రకల్పనలు సంస్థకు బహూకరించారు. కార్యక్రమంలో దాత ఒట్టూరు శ్రీనివాసులు – నీరజ దంపతులు, ఆత్మకూరు కల్లయ్య – విజయలక్ష్మి దంపతులు, ఒట్టూరు చిత్ర కల్పన, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-కావలి



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వాలు కావలి నియోజకవర్గంలో నాలుగు రోజులలో 2వేల సభ్యత్వం దాటాయని సమ్మను వెంకటసుబ్బయ్య ఆదివారం తెలిపారు. 28వ తేదీకి 5వేల సభ్యత్వాలు చేస్తామన్నారు. జనసేన పార్టీ వలంటీర్లు పండగ వాతావరణంలో ప్రతి గ్రామం, ప్రతి వార్డు తిరిగి స్వచ్ఛందంగా సభ్యత్వాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కావలి ప్రజానీకం కూడా తండోపతండాలుగా వచ్చి, సభ్యత్వాలు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కావలి ప్రజలు ముందుకు వచ్చి జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవాల్సిందిగా వెంకటసుబ్బయ్య కోరారు. సభ్యత్వం తీసుకోదలిచి నవారు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, రూ.500లతో జనసేన వలంటీర్లను సంప్రదించాలన్నారు. జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకోవడం వల్ల ప్రమాదవశాత్తు ఇబ్బంది జరిగితే రూ.5లక్షల, బీమా వర్తిస్తుందని, గాయాలైతే రూ.50వేల బీమా వర్తిస్తుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సిఎం స్పందన

ప్రజాశక్తి-కావలి



సిఎంకు అర్జీనిస్తున్న మండవ వెంకట్రావు

సిఎం నారా చంద్రబాబు నాయుడు వికలాంగుల సమస్యలపై స్పందించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారని విభిన్న ప్రతిభావంతుల హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. శనివారం సి.ఎం.ను, టిడిపి మంగళగిరి మెయిన్ ఆఫీసులో కలసి, మొదట దివ్యాంగులకు రూ.6వేలకు పెన్షన్లు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు ఆపన్న హస్తం చంద్రబాబు నాయుడు అని అన్నారు. కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తన కొరకు చ్చిన సిఫార్సు (నామినేటెడ్) పోస్ట్ అందజేయడాన్ని సిఎం సంతోషంగా స్వీకరించారని తెలిపారు. ఇంకా దివ్యాంగులకు రాష్ట్రంలో ప్రతి మండలంలో కనీసం 200మందితో ఒక దివ్యాంగుల కాలనీ, ప్రింగర్ ప్రింట్స్ ఐరిష్ పడని వారికి ఆన్‌లైన్ కాకుండా నెలకు రూ.15వేలు పెన్షన్ అందించమని, అన్నిరకాల దివ్యాంగులకు 75శాతం ఆర్‌టిసి రాయితీ బస్‌పాస్‌లు ఇవ్వమని, వీల్ చైర్స్ ఉపయోగించు వారికి నెలకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వమని, దివ్వంగుల స్థలాలు, కాలనీలు సకలాంగులు ఆక్రమిస్తే, వాటిని వెంటనే వికలాంగులకి ఇచ్చి, ఆక్రమణదారులపై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఎక్స్ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో తనతోపాటు ఉప్పటాల రవి, బట్టల శ్రీనివాసులు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి, మరియమ్మ, అమరావతి, అమిరిసెట్టి వెంకటేశ్వర్లు, బోగోలు, శ్రీనివాసులు, కృష్ణా, ఎం.వెంకటేశ్వర్లు, యెగ్గిడి గంగయ్య, రాప్తాడు పోల్‌రెడ్డి, అంత:పురం జిల్లా అధ్యక్షులు మొదలగు దివ్యాంగ నాయకులు 3 ట్రక్కులు, ఒక ఆటో, ఒకబస్సులో దివ్యాంగులు సుమారు 100మంది వరకు పాల్గొన్నారన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి



సరుకులు అందజేస్తున్న దృశ్యం

డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్‌లోని తమ కార్యాలయంలో ఆదివారం డి.ఆర్.పేరుపై 60మంది నిరుపేద వృద్ధులకు రూ.60వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటా సురేంద్రరెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విశ్వోదయలో తాను విద్యతోపాటు, సేవాభావం, సంస్కారం నేర్చుకున్నానని తెలిపారు. తల్లిదండ్రులను వారి పిల్లలు చూడకపోతే, న్యాయ స్థానం భరణం ఇప్పిస్తుందని, అలా ఎవరైనా కోరితే తాను సహాయ పడతాని తెలిపారు. డి.ఆర్. గొప్ప దార్శనికుడని, విద్యాప్రదాత అని వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని, వారి స్ఫూర్తితో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ సేవలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపడం బహు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి, సేవాసమితి చైర్‌పర్సన్ దొడ్ల ఆదిలక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, రంగనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.50వేలు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



విరాళం అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆత్మకూరు, తూర్పువీధి "మదీనా జామియా మసీదు" మరమ్మతుల నిర్మాణం కోసం రూ.50వేల విరాళం అందజేశారు. రంజాన్ మాసంలో ప్రతి మసీదును స్వయంగా సందర్శించిన శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి ఒక్కపొద్దు పాటిస్తున్న ముస్లిం సభ్యులకు విస్తార్ విందును అందచేయడంతోపాటు మసీదుల మరమ్మతుల నిర్మాణం కోసం విరాళాలు అందజేస్తున్న తరుణంలో తూర్పువీధి మదినా జామియా మసీదు సభ్యులు మసీదు మరమ్మతుల కోసం విరాళం అడగగా రూ.50 వేల విరాళం అందజేస్తానని మసీదు సభ్యులతో చెప్పారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం స్వయంగా మసీదును సందర్శించి మసీదు పెద్దలు పరిసర ప్రాంత వాసులతో సన్నిహితంగా మాట్లాడి రూ.50వేల విరాళం మసీదు సభ్యులకు అందజేశారు. మసీదు పెద్దలు ఆ ప్రాంత ముస్లిం సోదరులు వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ సాయం మరువలేనిది మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు మహోన్నత విలువలతో కూడినవని తెలిపారు. పేద కుటుంబాలకు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయని కొనియాడారు.



వైద్యం చేస్తున్న డాక్టర్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని రేవూరు ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థి నెల్లూరులోని ప్రముఖ వైద్యశాల ఎనెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత కార్డియాలజిస్ట్ కె.నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో న్యూరాలజిస్ట్ కుంకాల లావణ్య జనరల్ మెడిసిన్ డాక్టర్ దావూద్‌లతోపాటు పలువురు వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. వేలాది రూపాయలు ఖర్చయ్యే ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 1000 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లంపాటి వెంకటేశ్వర్ రెడ్డి పూర్వ విద్యార్థి నాగేంద్రప్రసాద్‌ను ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో మద్దలూరు రాజేంద్రప్రసాద్, వంటేరు మల్లికార్జున, సుసర్ల ప్రకాష్, కొక్కంటి నరేష్, సయ్యద్ మస్తాన్ షరీఫ్, మద్దులూరు వినోద్, తదితరులు పాల్గొన్నారు.



కుంకు తిరుపతయ్య (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు–ముంబై జాతీయ రహదారిపై అచ్చమాంబ దేవాలయం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. పొంగూరు కండ్రిక గ్రామానికి చెందిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కుంకు తిరుపతయ్య (35) మర్రిపాడు నుండి స్వంత గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా నెల్లూరు నుండి కడప వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిరుపతయ్య కాలు తెగిపోయి తీవ్ర రక్తస్రావం కాగా 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసు ఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదానికి కారణమైన కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు.

అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



పారిశ్రామికవేత్తలతో ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఇన్వెస్టర్స్ గ్లోబల్ సమ్మిట్ 2024లో శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతమని, ఆ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు కొరత ఉన్నదని, భౌగోళిక విస్తీర్ణంలో పెద్ద నియోజక వర్గమని, నైపుణ్యంతో కూడిన 50వేల మంది నిరుద్యోగ యువత ఉన్నారని, పరిశ్రమలు స్థాపించడానికి అనువైన ప్రాంతమని, ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని, వెనుకబడిన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలకు టిడిపి కూడా అండగా ఉంటుందని తెలియజేశారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని సందర్శించి ఆ ప్రాంత అభివృద్ధి కోసం తోడ్పాటునందించాలని పారిశ్రామికవేత్తలను ఆయన కోరారు.



కండక్టర్‌కు డిఎం అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఆర్‌టిసి డిపోలో కండక్టర్ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులను డిపో మేనేజర్ శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆర్‌టిసి డిపోకు చెందిన కె.శ్రీనివాసులకు 17న డ్యూటీలో ఆయనకు రూ.1700 నగదు ఎటిఎం కార్డులు, ఆర్‌సి కార్డులు, లైసెన్స్ కార్డు, ఉన్న పర్సు కండక్టర్ బస్సులో గుర్తించి దీపక్ తీసుకువచ్చారన్నారు. డిపో మేనేజర్ కార్డులోని చిరునామాకు ఫోన్‌లో సమాచారం అందించి పోగొట్టుకున్న సయ్యద్. మున్వర్ బాషాగా గుర్తించి డిపో మేనేజర్ కండక్టర్ కె.శ్రీనివాసులతో పర్సును అందజేశారు. కండక్టర్ నిజాయితీని డిపో మేనేజరు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కావలి

సత్వర న్యాయం కోసం లోక్‌అదాలత్ సేవలు వినియోగించు కోవాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపినారు. ఆయన మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు, పెండింగ్ కేసులు ఖర్చు, కాలయాపన లేకుండా ఆప్పీలు లేని అంతిమ తీర్పును లోక్ అదాలత్‌లో ఇస్తామన్నారు. కావలి సబ్ కోర్టు ఆవరణంలో న్యాయమూర్తుల ఆధ్వర్యంలో రాజీలు ద్వారా పరిష్కారం మార్గం దొరుకుతుందన్నారు. ఉచిత న్యాయ సలహాలు న్యాయ సహాయం నిరుపేదలకు అందజేస్తారని తెలిపారు. సత్వర న్యాయం కోసం కక్షిదారులు నిరుపేదలు దానిని వినియోగించుకోవాలని కోరారు.